పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

తేదిః 11.07.2014

- పోలవరం ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపే ఆర్డినెన్స్‌కు పార్లమెంట్ ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ను పూర్తిగా ఉల్లంఘించారని. ఎన్‌డిఏ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించిందని అన్నారు.
- భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడాన్ని టిఆర్‌ఎస్ మొదటినుంచి వ్యతిరేకిస్తోందన్నారు. తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రపతిని కూడా కోరానని, పోలవరం డిజైన్ మార్చాలని డిమాండ్ చేశానని గుర్తు చేశారు. అయినా కేంద్రం మొండిగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.
- బిజెపి, తెలుగుదేశం పార్టీలు విప్ జారీ చేసి పంతం నెగ్గించుకుంటుంటే తెలంగాణ తెలుగుదేశం,

బిజేపి ఎంపిలు అడ్డుకుని వుండాల్సిందన్నారు. టిఆర్ఎస్ ఎంపిలు ఈ విషయంలో పార్లమెంటులో ఎంత పోరాటం చేసినా కేంద్రం మందబలంతో తమ గొంతు నొక్కేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఒరిస్సా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజల, ప్రభుత్వాల మనోభావాలను పట్టించుకోలేదని, ఈ రాష్ట్రాల హక్కులను కాలరాశారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

- పార్లమెంట్‌లో ఆమోదం పొందినప్పటికి భద్రాచలం డివిజన్‌లోని 7 మండలాలను కాపాడుకునే విషయంలో ఏలాంటి కార్యాచరణ రూపొందించుకోవాలో ప్రభుత్వ పరంగా ఆలోచిస్తున్నామన్నారు. న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. అసలు పోలవరం ప్రాజెక్టు డిజైన్ మార్చితే ముంపు ప్రాంతాల సమస్య ఉండదనేది తన అభిప్రాయం అన్నారు.